ప్రజాశక్తి
ఆదివారం 15 సెప్టెంబర్ 2024 | 8 పేజీలు
ఎన్‌టిఆర్ | కృష్ణా





సింగ్‌నగర్ వాంబే కాలనీలో బాధితులతో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన



నష్టాలపై రీ వెరిఫికేషన్

● నేడు ప్రభుత్వానికి నివేదిక ● కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - విజయవాడ : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల ముంపునకు గురై నష్టపోయిన బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు నష్టాల వివరాలను నమోదు చేశామని, అత్యంత పారదర్శకంగా నివేదికలను రూపొందించి ఈనెల 15న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు ప్రత్యేక బందాలతో రీవెరిఫికేషన్ (క్రాస్ చెక్) నిర్వహించనున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. శనివారం నగరంలోని సింగ్‌నగర్ వాంబే కాలనీ ప్రాంతంలో ఆమె పర్యటించి నష్ట వివరాల డేటా రీవెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జిల్లాలో వరద ముంపు నష్టాల నమోదు ప్రక్రియను దాదాపు (మిగతా 2లో)

నిర్లక్ష్యం

హైలెవెల్ వంతెన నిర్మాణంపై

- బుడమేరు వరదతో పుట్టగుంట వద్ద ముంపు
- జాతీయ రహదారిపై 15 రోజులపాటు నిలిచిన రాకపోకలు
- ఆర్‌టిసికి భారీ నష్టం, ప్రయాణీకులకు అవస్థలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

'జాతీయ రహదారి 216 హెచ్‌కు నందివాడ మండలం పుట్టగుంట వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. ఈ నిర్లక్ష్యం సమస్యగా మారింది. బుడమేరుకు వచ్చిన వరదలకు ఇక్కడున్న లోవెల్ బ్రిడ్జి ముంపుకు గురవ్వడంతో 15 రోజులపాటు ఈ రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో కేంద్రం నిర్లక్ష్యాన్ని వీడి ఇక్కడ హైలెవెల్ వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

120 కిలోమీటర్లున్న మచిలీపట్నం-నూజివీడు- కల్లూరు (ఎంఎన్‌కె) రోడ్డు పెడన వద్ద ఎన్‌హెచ్ 216, గుడివాడ మండలం బొమ్ములూరు వద్ద ఎన్‌హెచ్ 165, హనుమాన్ జంక్షన్ వద్ద ఎన్‌హెచ్ 16, లక్ష్మీపురం వద్ద ఎన్‌హెచ్ 30 నాలుగు జాతీయ రహదారులను కలుపుతూ సాగుతుంది. తెలంగాణారాష్ట్రంలోని ఖమ్మం జిల్లా అనుసంధం చేయడానికి ఈ రోడ్డు ఉపయుక్తంగా ఉంది. దీంతో సింగిల్ లైన్ ఆర్ అండ్ బి స్టేట్ హైవేను ప్రపంచ బ్యాంకు నిధులతో

నందివాడ మండలం పుట్టగుంట వద్ద ముంపునకు గురైన వంతెన



రాష్ట్ర ప్రభుత్వం రెండు వరుసలకు విస్తరించింది. 2015 నుంచి 2020 వరకు ఈ రోడ్డు విస్తరణ పనులు సాగాయి. ఈ విస్తరణలో భాగంగా బుడమేరు వరదలకు తరుచూ ముంపుకు గురయ్యే పుట్టగుంట వద్ద ఉన్న లో లెవెల్ వంతెనె స్థానంలో హైలెవెల్ బ్రిడ్జి (మిగతా 2లో)

భోజన పథకం కార్మికుల తొలగింపుపై విద్యార్థుల నిరసన

- మద్దతుగా పాల్గొన్న సిఐటియు నేతలను దూషించిన టిడిపి నేతలు

ప్రజాశక్తి - వీరులపాడు : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల తొలగింపును నిరసిస్తూ ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలం జుజ్జూరు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు...బాధిత కార్మికులతో కలిసి శనివారం ర్యాలీ నిర్వహించారు. వీరికి మద్దతు తెలిపేందుకు వెళ్లిన సిఐటియు నాయకులను టిడిపి (మిగతా 2లో)



తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు, మద్దతుగా పాల్గొన్న సిఐటియు నాయకులు

బుడమేరుకు మళ్లీ వరద అవాస్తవం

● సిపి రాజశేఖర్‌బాబు ● ఫేక్ ప్రచారంపై చర్యలు తీసుకుంటాం

ప్రజాశక్తి - విజయవాడ : బుడమేరుకు మళ్లీ వరద అంటూ వస్తున్న వార్తలను నమ్మొద్దని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. బుడమేరు కట్టతెగి రోడ్డుపైకి వరదనీరు వస్తున్నట్లు కొందరు అవాస్తవ వార్తలను ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వదంతులను నమ్మొద్దని విజయవాడలోని సింగ్‌నగర్, నున్న, పాయకాపురం, జక్కంపూడి వైయస్సార్ కాలనీ, కండ్రిక వాసులను విజ్ఞప్తి చేశారు. మళ్లీ బుడమేరు వరద ముంపు లేదని, ఎవరూ ఆందోళన చెందవద్దని కోరారు. తప్పుడు ప్రచారాలను చేసినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేగాక పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు సింగ్‌నగర్ ప్రాంత పోలీసులు వదంతులను నమ్మొద్దని కోరుతూ పాయకాపురంలో మైక్ ప్రచారం చేశారు. మరోవైపు అవాస్తవ ప్రచారంతో ప్రజలు భీతిల్లారు.

నటి జెత్వాని ఫిర్యాదుతో కుక్కల విద్యాసాగర్‌పై కేసు

ప్రజాశక్తి - ఇబ్రహీంటప్నం : ముంబయి నటి కాదంబరి జెత్వానీ ఫిర్యాదు మేరకు ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసులు ప్రముఖ వ్యాపారవేత్త, వైసిపి నాయకులు కుక్కల విద్యాసాగర్‌పై కేసు నమోదు చేశారు. తనను అక్రమంగా నిర్బంధించి, చిత్ర హింసలకు గురిచేశారని తల్లిదండ్రులు, న్యాయవాదులతో కలిసి ఆమె శుక్రవారం రాత్రి ఆ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో కుక్కల విద్యాసాగర్, మరికొందరిపై 192, 211, 218, 220, 354, 467, 420, 469, 471, రెడ్‌విత్ 120బి సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ముంబయి నటి శనివారం కూడా ఇబ్రహీంపట్నం పిఎస్‌కు వెళ్లి కేసుకు సంబంధించిన వివరాలు అందజేశారు.

ఇద్దరు పోలీసు అధికారులపై చర్యలు

జెత్వానీ కేసుకు సంబంధించి అప్పటి విజయవాడ నగర ఎసిపి హనుమంతరావు, ఇబ్రహీంపట్నం సిఐ ఎం.సత్యనారాయణను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

ఎంబివికె కంప్యూటర్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న కంప్యూటర్ శిక్షణ విభాగంలో ఈనెల 20వ తేదీలోపు కొత్త బ్యాచ్‌లను ప్రారంభించనున్నట్లు ఆ విభాగం బాధ్యులు టి.క్రాంతికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ ఆఫీస్ విత్ పవర్ బిఐ, డిటిపి, ఫొటోషాప్, ఇంటర్నెట్ బేసిక్స్, సి లాంగ్వేజ్ కోర్సులకు కొత్త బ్యాచ్‌లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు తమ వివరాలను 7382193413 నెంబరుకు ఫోన్ చేసి గానీ, నేరుగా రాఘవయ్య పార్కు ఎదురుగా ఉన్న ఎంబివికె కార్యాలయానికి వచ్చిగానీ తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

రష్యా పర్వతాన్ని అధిరోహించిన అన్నపూర్ణకు

రూ.35 వేల ప్రోత్సాహక బహుమతి

ప్రజాశక్తి - విజయవాడ : రష్యాలో 5.6 కిలోమీటర్ల ఎత్తైన ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన బండారు అన్నపూర్ణకు విజయవాడ మాకినేని బసవపునయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆధ్వర్యాన 25 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. అలాగే వన్ ఎర్త్ -వన్ లైఫ్ టెర్రస్ గార్డెన్ గ్రూపు తరపున రూ.10 వేల బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంబివికె ట్రస్ట్ కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ, ఇన్చార్జి బి.ఆర్.తులసీరావు, బాధ్యులు కె.స్వరూపరాణి, పి.విజయ, టి.క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



అన్నపూర్ణకు ప్రోత్సాహక బహుమతిని అందిస్తున్న పి.మురళీకృష్ణ

వరదల్లో నష్టపోయిన వ్యాపారుల నుండి వెల్లువలా దరఖాస్తులు

విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు రవికుమార్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వరదల్లో నష్టపోయిన వ్యాపారుల నుంచి దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయని విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు గడ్డం బాల వెంకట రవికుమార్ వెల్లడించారు.

దస్తావేజులు పోయినవి

నాగాయలంక మండలం, బావదేవరపల్లి గ్రామానికి చెందిన అర్జా బుచ్చిబాబు తండ్రి : సత్యనారాయణకు చెందిన పొలం దస్తావేజులు పోయినవి. డాక్యుమెంట్ నెం. 1360/2011, సర్వే నెం.488/2లో 45 సెంట్లు, సర్వే నెం. 492/1లో య.1.05సెంట్లుకు సంబంధించి మొత్తం య.1.45సెంట్లకు సంబంధించిన దస్తావేజులు పోయినవి. ఇటీవల నాగాయలంక తహశీల్దార్ కార్యాలయానికి వెళ్ళి తమ గ్రామం వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగలరు. లేదా తన ఫోన్ నెం. 9394334990కు తెలుపగలరు.

ఇట్లు
అర్జా బుచ్చిబాబు, తండ్రి : సత్యనారాయణ, బావదేవరపల్లి, నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా. సెల్ నెం. 9394334990

మొదటిపేజీ తరువాయి

హైలెవెల్ వంతెన నిర్మాణంపై నిర్లక్ష్యం

పనులను మాత్రం చేపట్టలేదు. ఈ రోడ్డు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం 2021 సెప్టెంబర్‌లో జాతీయ రహదారి 216 హెచ్‌గా మార్చింది. ఈ రోడ్డును నాలుగు వరసలకు విస్తరిస్తామని ప్రకటించింది. ఈ ప్రకటన చేసి మూడేళ్లయినా అచరణలో అమలుకు నోచుకోలేదు. తాజాగా బుడమేరుకు వచ్చిన వరదలకు పుట్టగుంట వద్ద ఉన్న లోలెవెల్ వంతెన అగస్టు 30వ తేదీ నుంచి సెప్టెంబర్ 13 వరకు నీటి ముంపులోనే ఉంది. బుడమేరులో ప్రవాహానికి కొట్టుకు వచ్చిన తూడు, గుర్రపుడెక్క, ప్లాస్టిక్ సంచులు ఈ వంతెనకు పట్టుకోవడంతో నీరు పారుదల వేగంగా ముందుకు సాగలేదు. ఈ కారణంతో నీరు పొంగి ఎగువ ప్రాంతాల్లోని వేలాది ఎకరాల్లోని పంట పొలాలను ముంచెత్తింది.

ఆర్టీసీకి రూ. 1.20 కోట్లు నష్టం

మచిలీపట్నం, గుడివాడ, ఏలూరు, నూజివీడు, తిరువూరు డిపోల నుంచి రోజువారీ 67 ఆర్టీసీ సర్వీసులు ఈ వంతెన మీదుగా నడుస్తాయి. వరదలకు నిలిచిపోవడంతో రోజుకు సగటున సంస్థకు రూ. 8 లక్షల చొప్పున 1.20 కోట్లు నష్టం వాటిల్లింది. ఏలూరు, హనుమాన్ జంక్షన్ తదితర ప్రాంతాల నుంచి గుడివాడ, గుడ్లవల్లేరులోని ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలకు రోజువారీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో వస్తారు. ఏలూరులని మెడికల్ కాలేజీకి గుడివాడ, మచిలీపట్నం ప్రాంతాల నుంచి వెళ్లే వారు ఉన్నారు. ఈ రోడ్డుపై రాకపోకలు నిలిచిపోవడంతో వీరంతా విజయవాడ, కైకలూరు మీదుగా మరో 50 నుంచి 60 కిలో మీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వచ్చింది. దూరమవ్వడంతో సమయానికి రాలేక కొందరు విద్యార్థులు రాకపోకలు పునరుద్ధరించే వరకు కాలేజీలు మానేయాల్సిన పరిస్తితి ఏర్పడింది.

సరకు రవాణాకు సమస్యలు

గుడివాడలో అక్వా ఫీడ్, బాపులపాడులో ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్, నందివాడ, బాపులపాడు మండలాల్లో టెక్స్‌టైల్ పరిశ్రమలున్నాయి. ఈ రోడ్డు స్తంభించడంతో ఈ ఉత్పత్తులు రవాణాకు ఆటంకం ఏర్పడింది.

15 రోజుల తర్వాత

శనివారం మధ్యాహ్నం నుంచి ఈ వంతెనపై ఆర్టీసీ బస్సులు రాకపోకలను పునరుద్ధరించారు. సుదీర్ఘకాలం నీటిలో ఉండటంతో నాణ్యతపై సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ వంతెనపై భారీ సరుకు వాహనాలను తీసుకు రావడానికి వాహనదారులు సందేహిస్తున్నారు.

నష్టాలపై రీ వెరిఫికేషన్

పూర్తి చేశామన్నారు. ఏ కారణంతోనైనా నష్టాల వివరాలు నమోదుకాని వారికి సంబంధిత సచివాలయాల ద్వారా మరో అవకాశం కల్పించి క్షేత్రస్థాయిలో ఎన్యూమరేషన్ బందాలు పరిశీలించిన వివరాలను యాప్‌లో నమోదు చేశామని వివరించారు. ముంపు కారణంగా నష్టపోయిన గ్రౌండ్ ఫ్లోర్ నివాసితులతోపాటు మొదటి అంతస్తులో ఎలాంటి నష్టం జరిగినా.. అలాంటి వాటి వివరాలను కూడా సేకరించి, నివేదికలో పొందుపరచాలని ఎన్యూమరేషన్ బందాలకు స్పష్టమైన సూచనలు చేశామని తెలిపారు. దెబ్బతిన్న వాహనాలకు, ఇతర ఆస్తులకు ఇన్సూరెన్స్ పరిహారాన్ని అందించాలన్న లక్ష్యంతో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇన్సూరెన్స్ ఫెసిలిటేషన్ సెంటర్ సెలవురోజులైన శని, ఆదివారాల్లోనూ పనిచేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ సెంటర్ ఆ తర్వాత కూడా యథాతథంగా సేవలందిస్తుందని, బాధితులు ఫెసిలిటేషన్ సెంటర్లో వారికి సంబంధించిన క్లెయిమ్‌లను సెటిల్ చేసుకోవాలని సూచించారు. దాదాపు 20 ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు తమ పరిధిలో అప్పటికప్పుడే క్లెయిమ్‌లను సెటిల్ చేసి బాధితులకు సహకరిస్తున్నారని తెలిపారు. సింగ్‌నగర్, వాంబే కాలనీ, భవానీపురం, పాయకాపురం, కండ్రిక, వైఎస్‌ఆర్ కాలనీ, రాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో మెప్మా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనుసంధానంతో అర్బన్ కంపెనీ యాప్ ద్వారా వివిధ సేవలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ వివరించారు. మెప్మా ఆర్‌పిలు, సిబ్బంది తమ పరిధిలోని స్వయంసహాయక సంఘాల సభ్యుల ఫోన్లలో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి అవసరమైన సేవలు పొందేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చేస్తున్నామన్నారు. ఈ రిక్వెస్ట్‌ల ఆధారంగా టెక్నీయిషన్లు స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి సేవలందిస్తున్నట్లు వివరించారు. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్, కార్పెంటర్, ఏసీ మెకానిక్, టీవీ టెక్నీషియన్ ఇలా వివిధ సేవలు అందిస్తున్నటు తెలిపారు. దాదాపు 200 మంది టెక్నీషియన్లు ఈ పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. అవసరం మేరకు బయట ప్రాంతాల నుంచి కూడా టెక్నీషియన్లను రప్పించి సేవలందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ల విషయంలో ఆయా కంపెనీలు లేబర్ ఛార్జీల్లో పూర్తిగా, స్పేర్ పార్ట్స్‌లో 50 శాతం మేర రాయితీ కల్పిస్తూ సేవలందించేలా చేస్తున్నామని కలెక్టర్ సజన వివరించారు. కలెక్టర్ సజన వెంట విజయవాడ నార్త్ తహశీల్దార్ సీహెచ్ శిరీషా దేవి, ప్రత్యేక అధికారులు ఎ.హరికష్ణ, భారతి, ఆర్‌ఐ జి.వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

భోజన పథంక కార్మికుల తొలగింపుపై విద్యార్థుల నిరసన

కార్యకర్తలు దూషించారు. వారితో వాగ్వాదానికి దిగారు. వివరాల్లోకి వెళితే టిడిపి నాయకుల ఒత్తిడితో జుజ్జూరు పాఠశాలకు చెందిన ఏడుగురు మధ్యాహ్న భోజనం కార్మికులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాలు తొలగించారు. దీంతో గత ఐదు రోజులుగా బాధిత కార్మికులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్మికుల తొలగింపునకు నిరసనగా, తిరిగి వారిని విధుల్లో తీసుకోవాలని కోరుతూ విద్యార్థులు స్వచ్ఛందంగా పాఠశాల వద్ద నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. 25 ఏళ్ల నుండి పనిచేస్తున్న కార్మికులను తొలగించడం అన్యాయమని పెద్దఎత్తున నినాదాలు చేశారు. తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని హెచ్‌ఎంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన సిఐటియు జిల్లా కార్యదర్శులు కె.గోపాల్, ఎ.కమలను టిడిపి నాయకులు అసభ్య పదజాలంతో దూషించారు. అంతేగాక వారితో వాగ్వాదానికి దిగారు. పోలీసుల జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది.

మంత్రి లోకేష్ స్పందించాలి : సిఐటియు

ఈ సందర్భంగా గోపాల్, కమల మాట్లాడుతూ.. తమ యూనియన్ తరఫున మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేసినప్పుడు ప్రస్తుతం పనిచేస్తున్న వారిని తొలగించబోమని రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా, మండల విద్యాశాఖ అధికారులకు లేఖ పంపినా కొంతమంది టిడిపి నాయకులు కార్మికులను బలవంతంగా తొలగించేలా వత్తిడి చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ కారణాలతో వారిని తొలగించడం సరికాదన్నారు. ఈ ఘటనపై మంత్రి లోకేష్ వెంటనే స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, మండల కార్యదర్శి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు గంధి శివ సాగరిక W/o గంధి నాగరాజు, R/o పొదిలివారిపాలెం గ్రామం, చెరుకుపల్లి మండలం, బాపట్ల జిల్లా తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు పూర్వం కాయల రామాంజనేయులు తండ్రి : గోపాలకృష్ణను వివాహం చేసుకొని, సదరు వివాహంను చట్టపరంగా శ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ది. 14-7-2023 విడాకులు పొంది, దరిమిలా శ్రీ గంధి నాగరాజును రెండవ వివాహం చట్ట పరంగా వివాహం జరిగింది. కాని నా క్లయింటు ఆధార్ కార్డు నందు నా క్లయింటు ఇంటిపేరు కాయల అని నమోదు అవ్వటం వలన సదరు ఆధార్ కార్డులో ప్రస్తుతం నా భర్త ఇంటిపేరు గంధి నాగరాజు మరియు బాపట్ల జిల్లాలో నివాసం మార్పును ఆధార్ కార్డులో నమోదు చేయడానికి ఎవరికైనా అభ్యంతరాలు వున్న యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని పబ్లిక్ నోటీసు దగ్గర నుంచి 15 రోజులలో తెలుపగలరు. గడువులోపు ఎలాంటి అభ్యంతరాలు రాని యెడల నా క్లయింటు ఇంటిపేరు మరియు అడ్రసు ఆధార్‌కార్డులో మార్పుకు అభ్యంతరాలు లేవని భావించబడును.

అవనిగడ్డ,
ది.14-9-2024

ఇట్లు
బొప్పన సుబ్రమణ్యేశ్వరరావు,
అడ్వకేట్, అవనిగడ్డ.
సెల్ నెం : 9949332270.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) MOVVA
O.S. NO. 99/2023

Between :
Parchuri Sambasiva Rao .... Plaintiff
Vs
Maddula Hymavathi ... Defendent
To,
Maddula Hymavathi, W/o Jaganmohana Rao, Hindu, aged about 74 years, R/o 9th ward, Challapalli Village, Challapalli Mandal, Krishna Dist.

పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమను నిమిత్తం ది. 20-9-2024 నాడు వాయిదా అయివున్నది. మీరు స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టు నందు ఉదయం 10-30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరచుకో గలరు. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 20-9-2024
మొవ్వ
ది.14-9-2024

ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ నెం : 99499 88835.

IN THE COURT OF THE I ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA
I.A.No.154 of 2021
IN
O.S.No.15 of 2019

Between
Tatakuri Padmalatha
....Petitioner / Plaintif
And
Katragadda Likhitha & three others
.... Respondent s / Defendants.
Respondent No.4/Defendant No.4:

Katragadda Sri Lakshmi, W/o Bhaskara Rao, D.No.54-18-49, 1st Road, Midila Nagar, Vijayawada-520008..

Please take notice that the petitioner filed the above petition to set-aside the orders dated 04-10-2021 and pass orders to restore the suit and the petition stands posted on 18-09-2024 and you are informed to attend before the Court on that day at 10-30 a.m. either in person or to engage an Advocate. If you fail to attend before the Honorable Court on that day the matter will be decided in your absence.

Vijayawada,
14-09-2024
(By the Honorable Court order)
N.Pulla Rao,
M.Adinarayana Rao,
Advocates, Vijayawada-2

IN THE COURT OF THE I ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA
I.A.No.153 of 2021
IN
O.S.No.16 of 2019

Between
Kamati SudhakaraRao
....Petitioner / Plaintif
And
Katragadda Likhitha & three others
.... Respondent s / Defendants.
Respondent No.4/Defendant No.4:

Katragadda Sri Lakshmi, W/o Bhaskara Rao, D.No.54-18-49, 1st Road, Midila Nagar, Vijayawada-520008..

Please take notice that the petitioner filed the above petition to set-aside the orders dated 04-10-2021 and pass orders to restore the suit and the petition stands posted on 18-09-2024 and you are informed to attend before the Court on that day at 10-30 a.m. either in person or to engage an Advocate. If you fail to attend before the Honorable Court on that day the matter will be decided in your absence.

Vijayawada,
14-09-2024
(By the Honorable Court order)
K.Vijay Kumar,
Advocate, Vijayawada-2

మహారాజ శ్రీదర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No:59/2021
IN
O.S.No:13/2021

బిట్వీన్:
కూరాకుల వెంకటరత్నం మరియు ఇతరులు
.... పిటీషనర్లు/వాదులు
వర్సెస్
పాపనబోయిన వెంకటరత్నం (డైడ్) మరియు
ఇతరులు ..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

నోటీసు

To
R13) కూరాకుల సుబ్బారావు, తండ్రి పాపయ్య
ఆర్/ఒ మర్రిచెట్టువీధి, పడమట, విజయవాడ సిటి
ఎన్.టి.ఆర్.జిల్లా

పై నెంబరు పిటీషనలో పిటీషనర్లు వాదులు మీపైన మరియు మరికొందమంది పైన బాగా పంపిణీ పరిహారం పొందగోరి దావాను దాఖలు చేసియున్నారు. మరియు దావా తీర్మానము అయ్యేంతవరకు దావా షెడ్యూలు ఆస్తులను మీరు గాని మీ యిలకా వారు గాని ఇతరులకు పరాధీనం చేయకుండా ఇంజక్షన్ పరిహారం పొందగోరి పై నెంబరు పిటీషన్‌ని దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయ ములు నోటీసులు పంపించిననూ మీరు నోటీసులు తీసుకొనక కాలాయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది : 26-09-2024 కి వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30ని.లకు పై కోర్టు యెదుట స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. లేని యెడల మీ పరోక్షమందు పిటీషన్ తీర్మానించబడునని తెలియపర చడమైనది.

// శ్రీయుత కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేది : 26-09-2024
దర్శి
తేది : 14-09-2024

గడ్డి శ్రీనివాసులు
పిటీషనర్ల తరుపు న్యాయవాది
దర్శి, ప్రకాశం జిల్లా
సెల్ : 9441125875

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 135 OF 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o. Pichaiah R/o. Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1. KOMMU SRAVANTHI , W/o. BABU RAO , Age about 27years, Occ: HOUSE WIFE , R/o. H.No. 3-163,TADIGADAPA, PENAMALURU, KRISHNA ,A.P.
2. DARSHANAM SATHEESH, S/o. NAGAIAH, Age about 28 years, Occ: TSTRANSCO, R/o. 2-166, MODULAPALLY, NALGONDA DIST.
3. DARSHANAM JANAIAH , S/o.NAGAIAH Age about 35 years, Occ: TSTRANSCO R/o. 2-166, MODULAPALLY, NALGONDA DIST.
4. PATTI PATI LAKSHMA REDDY,S/o.NARSI REDDY Age about 35 years, Occ: TSTRANSCO R/o.1-98, KONDIBANDA MEKACHERUVU SURYAPET DIST.
5. KOLLU SUDHAKAR REDDY ,S/o.NARSI REDDY, Age about 37 years, Occ: TSTRANSCO R/o.8-131, INDRA NAGAR CHITYALA NALGONDA DIST.
6. KONDRU LOKESWARA RAO,S/o.SOMAIAH Age about 45 years, Occ: TSTRANSCO R/o.3-169/1, SC COLONY VENNACHEDU VENKAT PURAM, KHAMMAM DIST.
7. KOMMU BABU RAO, S/o.YELLAIAH, Age about 36 years, Occ: PVT EMPLOYEE R/o.3-4-114/15/F, SAICHITRA, NAGAR, RAMANTHAPUR, HYDERABAD.
...Defendants/Opponents/Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT02R Ticket No.02 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.510/2017 and date on 22-12-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs.**68,282-00.**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 24-09-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA.

సీతారాం ఏచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-గన్నవరం : సీతారాం ఏచూరి వర్ధంతి సభ మండల కమిటీ ఆధ్వర్యంలో నూజివీడు రోడ్ లోని ప్రజా సంఘాల ఆఫీసు శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు ఏచూరి జీవిత విశేషాలను, ప్రజా పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బెత శ్రీనివాసరావు, యుటిఎఫ్ నాయకులు ప్రసాద్, జై యెసుపాదం, నల్లి. ఆంజనేయులు, కార్మికులు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** మద్దూరు గ్రామంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు పితా. నాగేశ్వరావు, సిపిఎం కంకిపాడు మండల కార్యదర్శి, తాడంకి. నరేష్, మండల కమిటి సభ్యులు పోతబత్తిన. దుర్గారావు, నాయకులు, సాంబశివరావు, అదిశేషు, పోతురాజు, దనంజయ, శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించారు. **ప్రజాశక్తి - గుడివాడ :** సీతారాం ఏచూరికి సిపిఎం టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీల ఆధ్వర్యంలో సి96 బ్లాక్‌లో ఘనంగా నివాళులర్పించారు. శనివారం సీతారాం ఏచూరి చిత్ర పాటానికి సిపిఎం సానుభూతి పేరులు, టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ అధ్యక్షురాలు సంగమ్మ, ఉపాధ్యక్షులు కీళ్ల అప్పలనాయుడు, నూరున్నీసా పూల మాల వేసి నివాళులర్పించారు. సిపిఎం టిడ్కో కాలనీ సానుభూతిపరుల శాఖా కార్యదర్శి బసవ అరుణ, కమిటీ సభ్యులు హైమావతి, సలీమున్నీసా, అన్నపూర్ణ, సోమినాయుడు, షకీలా, ఈశ్వరమ్మ, దిల్షాద్, నారాయణ, అరుణ, ఉష తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** మండలంలోని కలవ పాముల ముదునూరు బోళ్ళపాడు గ్రామాల్లో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సందర్భంగా ఏచూరి చిత్రపటానికి వెల్లంకి సురేందర్, ఈ. నాగేశ్వరరావు, రామిరెడ్డి పూల మాలలు వేశారు. సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి రాజేష్ సిపిఎం సీనియర్ నాయకులు అన్నే సుబ్బారావు తోమాటి లక్ష్మణరావు జాను కోటయ్య తంగిరాల దేవదానం జి బాలకోటయ్య బొడ్డు కోటయ్య ఆకవరపు తిరుపతయ్య సిపిఎం సానుభూ తిపరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి నిబద్ధతకు, నిజాయితీకి నిలువుటద్దం సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ టి వి లక్ష్మణస్వామి అన్నారు. శనివారం ఉంగుటూరు సిపిఎం మండల కార్యాలయంలో ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం నాయకులు పిల్లి రాజారావు, మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, మండల నాయకులు కె రామరాజు, ఎం. సాంబశివరావు, బి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మండలంలోని వీరంకి లాకులు సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు కొల్లి వెంకట రామయ్య, రాజులపాటి రామాంజనేయులు, బొల్లా వెంకటేశ్వరరావు, రాజేష్, నాగేంద్ర, బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి ఉత్తమ నాయకుడిని కోల్పోయింది : మండలి బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : సీతారాం ఏచూరి మరణంతో తెలుగుజాతి ఒక ఉత్తమ నాయకున్ని కోల్పోయిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ విచారం వ్యక్తం చేశారు. సీతారాం మృతిపై బుద్ధ ప్రసాద్ విలే కరులతో మాట్లాడుతూ ఉత్తమ పార్లమెం టేరియన్‌గా గుర్తింపు పొంది ఉన్నతమైన రాజకీయాలు నడిపిన ఏచూరినీ కోల్పోవడం తెలుగు జాతికి తీరని లోటన్నారు.విజయవాడలో ఇటీవల ఆయన్ను కలిసి మాట్లాడినప్పుడు ఆయన చూపిన ప్రేమ అభిమానాలు మరువలేని అన్నారు.

బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలో బాలికపై అత్యాచారం చేసిన సంఘటన చోటుచేసుకుంది. చిలకలపూడి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక గోపాల్ నగర్ కు చెందిన పోలిశెట్టి పవన్ కుమార్ ఏ పని చేయకుండా ఖాళీగా ఉంటూ గంజాయికి బానిస అయ్యాడు. గుమస్తాల కాలనీ కు చెందిన ఓ బాలిక రుస్తుంబాద పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. బాలిక తండ్రి మరణించాడనీ, తల్లి దివ్యాంగురాలు కావడంతో ఆమెకు వచ్చే పెన్షన్ పైనే కుటుంబం ఆధార పడిందన్నారు. బాలిక ఒకవైపు పని చేసుకుంటూనే చదువు కొనసాగిస్తోంది. శుక్రవారం సాయంత్రం పాఠశాల నుంచి బాలిక ఒంటరిగా వస్తోన్న నేపథ్యంలో పవన్ కుమార్ గంజాయి మత్తులో ద్విచక్ర వాహనం పై లాక్కుని వెళ్ళి హౌసింగ్ బోర్డ్ పొలిమేరలో అత్యాచారం చేశాడు. బాలిక ఏడుస్తూ కుటుంబ సభ్యులకు చెప్పింది. తనకు జరిగిన అన్యాయం ఇంకెవరికి జరగకూడదని ధైర్యం చేసి బాలిక చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన సిఐ అబ్దుల్ నబీ,ఎస్సై సుబ్రమణ్యం బాధితురాలుని ఆసుపత్రికి తరలించి నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

రేషన్‌బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో నీ రాజీవ్ గాంధీ సెంటర్లో ఆటో ద్వారా అక్రమంగా తరలిస్తున్న ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై కే శ్రీనివాసరావు తనిఖీలు నిర్వహిస్తుండగా నాగాయలంక మండలం ఇంటి గ్రామం నుండి ఆటోలో తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న మాగంటి కష్ణారావును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.



మాట్లాడుతున్న రాజులపాటి రామాంజనేయులు

వరద బాధిత రైతులను ఆదుకోవాలి : రైతుసంఘం

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని రైతు సంఘం నాయకులు రాజులపాటి రామాంజనేయులు అన్నారు. శనివారం పమిడిముక్కల మండలం వీరంకిలాకులలో ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు వల్ల రైతులు దెబ్బతిన్నారని, ప్రస్తుతం వరి పంటకు యూరియా అవసరం ఉందని, ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. అవరసరమైన ఎరువులు రైతులకు అందజేయాలని కోరారు. అలాగే వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు కార్యదర్శి నాగేంద్ర, కొల్లి వెంకట రామయ్య, బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

లంక గ్రామాలను ఆదుకుంటాం : ఎంఎల్ఎ



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్‌రాజా

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : వరదబాదిత లంక గ్రామాలను పూర్వాస్థితికి తెచ్చి పూర్తి స్థాయిలో ఆదుకుంటామని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని పాము లంక గ్రామంలో తన సొంత నిధులు, దాతల సహకారంతో రూ.10 లక్షలు ఖరీదు చేసే 2000 నిత్యావసర సరుకుల కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాముల లంక మాజీ సర్పంచ్ పాముల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో వరద బాధితులకు భోజనర్పాట్లు, పశువులకు గడ్డి ఏర్పాటు చేశామని, రాబోవు రోజులో నష్టపోయిన ఇళ్లకు పొలాలకు పంట నష్టపరిహారం పూర్తిస్థాయిలో ఇప్పిస్తామని అన్నారు. పాముల లంక గ్రామస్తుల చిరకాల కోరిక అయినా కాజ్ వే ను త్వరలోనే నిర్మాణం చేసి తీరుతామని అన్నారు. ఈ సందర్భంగా పాము లంక గ్రామ ప్రజలు విద్యుత్ టవర్లు కావాలని చెప్పగా, కచ్చితంగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి టవర్ల నిర్మాణానికి సహకరిస్తానని చెప్పారు. పాముల లంక, తుమ్మలపచ్చిక లంక,, పిల్లివాని లంక,పొట్టి దిబ్బలంకలో ప్రజలకు 800 కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్,పామర్రు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, తెలుగుదేశం నాయకులు వల్లూరుపల్లి గణేష్, నక్కలపూడి మురళి, పాముల ప్రకాష్ రావు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం చినుముత్తేవి గ్రామంలో నెలకొని ఉన్న గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర జనసేన పార్టీ ఆఫీస్ మంగళగిరి లో జరిగిన జనవాణి కార్యక్రమంలో గ్రామస్తులు తరపున గ్రామ సర్పంచ్ కొమ్ము సౌదామని, కార్యకర్తలు పోతుల నాగేంద్రం, కేశవ తదితరులు వినతిపత్రం అందించారు. సమస్యలపై స్పందించిన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలేసౌరి చిన ముత్తేవి గ్రామపంచాయతీ ఆఫీస్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నట్టు ప్రకటించారు.



పైప్‌లైన్ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : అన్ని రంగాల్లో గుడివాడను అభివద్ధి చేస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం శ్రీకాళహస్తి కాలనీలో రూ.29 లక్షల మున్సిపల్ నిధులతో నిర్మించనున్న నూతన పైప్ లైన్ నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, జనసేన నాయకులు బురగడ్డ శ్రీకాంత్‌లతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ శ్రీకాళహస్తి కాలనీ ఏర్పడి 23 ఏళ్లు గడిచినా గత పాలకులు ప్రజలకు తాగునీరు ఇవ్వలేకపోయారన్నారు. 15 రోజుల్లో పైప్ లైన్ల నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, ఎంపిడిఓ వెంకటరమణ, గుడివాడ, రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటుకు తీర్మానం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడులో పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడం వల్ల కంకిపాడుతోపాటు నిత్య ఇక్కడికి వచ్చే వేలాదిమంది ఇబ్బందిపడుతున్నారని కంకిపాడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సోషల్ వర్కర్ యలమంచిలి కిషోర్ బాబు గత నెల 23 జరిగిన గ్రామ సభలో అధికారులకు పట్టణంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు ఆవశ్యకతపై అర్జీని సమర్పించారు. ఈ విషయమై పంచాయతీ పాలక వర్గ సమావేశంలో చర్చించారు. పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి ప్రజలకు అనువైన ప్రదేశంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయుటకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి, కేటాయించాలని తీర్మానిస్తూ, కంకిపాడు మండల తహసీల్దారుకు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా యలమంచిలి కిషోర్ బాబు మాట్లాడుతూ, కంకిపాడు ప్రజల చిరకాల కోరిక నేరవేరనుండటంతో, మహిళల ఇబ్బందులు తొలగడంతో పాటు, పట్టణంలో బహిరంగ మలమూత్ర విసర్జనకు అడ్డుకట్ట వేయడం ద్వారా పారిశుధ్య సమస్యలను అధిగమించవచ్చన్నారు. సానుకూలంగా నిర్ణయం తీసుకున్నందుకు కంకిపాడు సర్పంచ్ బాకీ రమణకు, పంచాయతీ పాలక వర్గానికి, అధికారులకు కతజ్ఞతలు ఆయన తెలియచేశారు.

నేడు యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఆటల పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కష్ణాజిల్లా స్వర్ణోత్సవ సంబరాలను పురస్కరించుకొని ఆదివారం అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి కనకారావు తెలిపార.ు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభిస్తారని చెప్పారు. ముఖ్య అతిథులుగా యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఉమా మహేశ్వరరావు, ఎస్పీ మనోహర్ కుమార్, యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు నీలం ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులు ఎండి షాకిత్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జే లెనిన్ బాబు, జిల్లా కోశాధికారి ఎం వరప్రసాద్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాలకు ఆహ్వాన కమిటీ కన్వీనర్ బి కనకారావు, కార్యదర్శి బిజీ గోపాలకష్ణ, ఎన్ వెంకటేశ్వరరావు, ఎల్ సుభాషిని, ఆడిట్ కమిటీ కన్వీనర్ పి శివ కోటేశ్వరరావు లు వ్యవహరిస్తారని కనకారావు చెప్పారు.

విద్యార్థినికి సాయం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన విద్యార్థిని ఉడతా మహితకు ఉన్నత చదువుల నిమిత్తం అన్నే ధనయ్య, యలమంచిలి కిషోర్ బాబు, తుమ్మలపల్లి హరికష్ణలు 15 వేల రూపాయలను పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ సతీమణి బోడే హేమా చేతుల మీదుగా అందించారు.



గోపిచంద్ మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - నందిగామ : ఆరు రోజుల క్రితం నందిగామ పెద్ద మునేరులో కొట్టుకుపోయిన మాడుగుల చంటి అనే యువకుని మృతదేహం కొటికలపూడి వాగు వద్ద లభ్యమైంది. నందిగామ పట్టణ సిఐ వైవిఎల్ నాయుడు చొరవతో రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఏర్పాటు చేసి మృతదేహం కోసం వెతుకులాడగా ఈ రోజున కొటికలపూడి వాగు వద్ద మృతదేహాన్ని కనుగొన్నారు.

సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆహార పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని జయంతి పురం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో మూడోరోజు శనివారం సిఐటియు, సిపిఎం సంయుక్త ఆధ్వర్యంలో వరద బాధితులకు భోజనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏవి ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోటా కష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు బండ్ల జ్ఞాన ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు ఏ వి ఆంజనేయులు, సిహెచ్ సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ గౌస్ మియా, సిపిఎం నాయకులు రావెళ్ల శేషు, వివి రాంప్రసాద్, భూసమ్మ, కోటా రవికుమార్, బాలు, దంతాల నరేంద్ర, దంతాల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మైలవరం రైతు బజార్లో నిరసన

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం రైతు బజార్లో ఆకుకూరలు, కూరగాయలు అమ్మే మహిళలు శనివారం, నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల మైలవరం రైతు బజార్లో నూతనంగా షాపులను నిర్మించారు. ఇందులో సొసైటీ తరపున 9, రైతులకు 7, దొండకాయలు3, ఆకుకూరలు అమ్మేవారికి 6 షాపులు కేటాయించారు. ఇటీవలవరదలు రావడంతో పాత రైతు బజారు లోని షాపులు నీట మునిగాయి. దీంతో అందరూ. రైతు బజార్లో ప్రధానంగా ఉన్న షాపుల్లో వివిధ రకాల కూరగాయలు ఆకుకూర లను విక్రయిస్తున్నారు. అయితే రైతు బజారు ప్రధాన రహదారికి, ఇరువైపులా ఉన్న షాపులను సొసైటీ షాపులకు కేటాయిస్తున్నామని మిగతా వారందరూ వెనకవైపుకు వెళ్లాలని ఎస్టేట్ అధికారి చిట్టిబాబు తెలపడంతో శనివారం సాయంత్రం పలువురు మహిళలు ఎస్టేట్ అధికారి వద్ద తమ నిరసన వ్యక్తం చేశారు..
అందరికీ సమానంగా షాపులు కేటాయించాలని అద్దెలు చెల్లించిన వారికి ప్రధాన షాపులు కేటాయించటం ఏమిటని, ఎక్కడో మూలన షాపులు ఇస్తే కొనడానికి ఎవరు రారని తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు.

పాముకాటుకు మహిళ మృతి



మృతిచెందిన నాగలక్ష్మి

ప్రజాశక్తి - గంపలగూడెం : పాము కాటుకు గురైన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గంపల గూడెం పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎం .శ్రీధర్ తెలిపారు. వివరాల్లోకి పోతే మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగల నాగలక్ష్మి (41) యధావిధిగా కూలి పనుల్లో భాగంగా, పత్తి తీసేందుకు వెళ్లినట్లు సమాచారం. అక్కడ పాము కాటు వేసినట్లు గుర్తించిన కొందరు ఆమెను తిరువూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యానికి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం చెందింది. ఈ విషయమై ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జక్కంపూడి కాలనీ, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆహార శిబిరాలు

వాళ్లు ముంచారు... వీళ్లు బతికిస్తున్నారు

నిరంతరాయంగా సిపిఎం, ప్రజా సంఘాల ఆహార కేంద్రాలు

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం వోళ్ల అన్నం కేంద్రాలే లేకపోతే తమ ప్రాణాలు పోయేవని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వాళ్లేమో (ప్రభుత్వం) వరదలో ముంచితే ...వీరేమో (సిపిఎం) ప్రాణాలు నిలబెట్టారయ్యా అంటూ ఆయా ఆహార పంపిణీ కేంద్రాల్లో భోజనం చేస్తున్న ప్రతి ఒక్కరి నుంచి వస్తున్న మాట. గత వారం రోజులకు పైగా ఇవే కేంద్రాల్లో మా కుటుంబాలన్నీ అన్నం తింటూ ప్రాణాలు కాపాడుకుంటున్నామంటూ ఒకింత బాధతో వరద బాధితులు నుంచి వస్తున్న సమాధానం. సర్వం వరద నీటిలో కోల్పోయామంటూ పలు ఆహారం పంపిణీ కేంద్రాల వద్ద ప్రజలను కదిలిస్తే కన్నీటి పర్యంతమవుతూ చెప్పున్న మాటలు...

ఆకలేస్తుంటే అన్నం కోసం వచ్చాం: కోటమ్మ, ఈశ్వరమ్మ, సింగరాయకొండ, రోజువారీ పారిశుధ్య కార్మికులు



ప్రకాశం జిల్లా సింగరాయకొండ నుంచి శానిటేషన్ పని కోసం విజయవాడ వచ్చాం. తమ ఊరు నుంచి ఐదుగురం వచ్చాం. సింగ్‌నగర్ కృష్ణా హోటల్ సెంటర్‌లో శానిటేషన్ పని చేస్తున్నాం. పనికి తీసుకొచ్చిన కాంట్రాక్టర్ల పట్టించుకోలేదు. మధ్యాహ్నం బాగా ఆకలేస్తుంటే సిపిఎం వోళ్ల అన్నం పెడుతున్నారంటే ఇక్కడకొచ్చాం. కూలి ఎంతిస్తారో తెలియదు. రోజంతా పని చేయాలంటా.

జీవనాధారమైన రిక్షా కొట్టుకుపోయింది : చిన్న సన్యాసిరావు, వాంబేకాలనీ



వరదలో ఇంట్లో ఉన్న సామానులతో పాటు బయట ఉన్న రిక్షాకొట్టుకు పోయింది. తనజీవనాధారం అదొక్కటే. అదీ లేదు. వండుకోవడానికి ఇంట్లో అవకాశం లేదు. సిపిఎం వాళ్ల పెడుతున్న అన్నం కేంద్రానికి రోజూ వచ్చి అందరం తింటున్నాం. ఈ 20 ఏళ్లలో ఇటువంటి వరద చూడలేదు. ప్రభుత్వం ఇచ్చిన బియ్యం తినలేము.

గ్యాస్ లేదు, నీరు లేదు, ఎల్ అనూష : వాంబేకాలనీ, ఆహారం కేంద్రం సెంటర్



అన్నం వండు కోవడానికి బియ్యం లేవు. ప్రభుత్వం వచ్చిన బియ్యం పిల్లలు తింటే కడుపులో నొప్పి వస్తుంది. గ్యాస్ లేదు. మంచినీరు కూడా లేదు. ఇల్లంతా శుభ్రం చేసుకోలేకపోతున్నాం. ఈ అన్నం కేంద్రానికి రోజు వచ్చి తినిపోతున్నాం. వరదల్లో ఈ కేంద్రమే లేకపోతే చాలా ఇబ్బంది పడేవాళ్లం.

భోజనం రుచికరంగా ఉంది : శ్రీకాంత్, కార్మికుడు, వాంబేకాలనీ



సిపిఎం వాళ్ల పెడుతున్న భోజనం ఎంతో రుచికరంగా ఉంది. వేడి వేడి అన్నం, కూర, సాంబారుతో భోజనం పెడుతున్నారు. ఇదే తమకు పరమాన్నం...ఎవరూ వచ్చి ఆదుకుంది లేదు. ప్రభుత్వం ఒక్క పైసా ఇవ్వ లేదు. దాతలిచ్చిన ఆహార ప్యాకెట్లు, ఇతర సరుకులకు రోడ్డు మొదట్లోనే అందరూ ఎగబడుతున్నారు.

ఎంత మంది వచ్చినా పెడుతున్నారు : ఎస్ కొర్లమ్మ



ఎంత మంది వచ్చినా ఇక్కడ అన్నం పెడుతున్నారు. సిపిఎం వాళ్లకు చేతులెత్తి దండం పెట్టినా ఫరవాలేదు. వీళ్లే లేకపోతే తమ జీవితాలు ఎలా ఉండేవో... ప్రభుత్వం ఇస్తామంటుంది కానీ ఏమి ఇవ్వడం లేదు.

సర్వంపోయినా పేదోళ్లను పట్టించుకోవడం లేదు : పట్నాల యర్రమ్మ



ఇంట్లో అన్నీ వరదకు కొట్టుకుపోయాయి. తినడానికి తిండి లేదు. ఉండటానికి ఇల్లు అనుకూలంగా లేదు. సరుకులు లేవు. పిల్లలు అన్నం అని అరుస్తున్నారు. సిపిఎం పెడుతున్న అన్నం వద్దకు వచ్చి తినిపోతున్నాం. ఈ వారం నుంచి ఇక్కడే తింటున్నాం.

ప్రతి ఇంటికి వచ్చి ఇవ్వాలి : గుంటూరు దుర్గ, కార్మికురాలు



ప్రభుత్వం సాయం చేస్తుంది. కానీ అది ఎవరికో అందుతుంది. బలం ఉన్నవాళ్లకే అది. కానీ ప్రతి ఇంటింటికీ తిరిగి సాయం అందిస్తే వరద బాదితులందరికీ అందుతుంది. అయితే ప్రభుత్వం ఆ చేయడం లేదు. రోజు సిపిఎం ఆహార కేంద్రం వద్దకు వచ్చి తింటున్నాం.

కుదుట పడని వరద ప్రాంతాలు



సింగ్‌నగర్, జక్కంపూడి, కండ్రిక, పాయకాపురంలో దృశ్యాలు













లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం

- కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక



మాట్లాడుతున్న జిల్ల ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాజీమార్గమే రాజ మార్గమని, లోక్‌అదాలత్‌తో కేసులు సత్వరం పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక పేర్కొన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా నగరంలోని న్యాయస్థానాల సముదాయ ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో కక్షిదారులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన పిదప లోక్ అదాలత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని తమ కేసులను పరిష్కరిం చుకోవాలన్నారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకష్ణయ్య, న్యాయమూర్తులు ఎస్ చినబాబు, సుజాత, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు బూరగడ్డ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

6363 కేసుల పరిష్కారం : ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వున్న అన్ని కోర్టుల ప్రాంగణాలు కలిపి 41 లోక్ అదాలత్ బెంచ్‌లు ఏర్పాటు చేసి 6363 పెండింగ్ కేసులు రాజీ ద్వారా పరిష్కరించామన్నారు. వీటిలో 5413 క్రిమినల్ కేసులు, 181 సివిల్ కేసులు పరిష్కరించామన్నారు. 85 క్లెయిమ్‌లకుగాను రూ. 5.1 కోట్లు ఇచేందుకు 200 ప్రలిటిగేషన్ జారీ చేశామన్నారు. మచిలీపట్నం కోర్టులలో 1644 కేసులు, విజయవాడ కోర్టులలో 2043 కేసులు, గుడివాడ కోర్టులలో 929 కేసులు,నందిగామ కోర్టులలో 121, నూజివీడు కోర్టులలో 315 , మైలవరం కోర్టుకలో36, జగ్గయ్యపేట కోర్టులలో 117, బంటుమిల్లి కోర్టులలో 97, కైకలూరు కోర్టులలో 294 తిరువూరు కోర్టులలో 121 ,, గన్నవరం కోర్టులలో 215 , అవనిగడ్డ కోర్టులలో 248 , మొవ్వ కోర్టులలో 54, ఉయ్యూరు కోర్టులలో 129, కేసులు పరిష్కారమయ్యాయి.

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, పరిపాలన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్య నిర్వాహక చైర్మన్ నరేందర్ కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని న్యాయస్థానాల సముదాయం ప్రాంగణంలో నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ తీరు తెన్నులను పరిశీలించారు.

స్మార్ట్ మీటర్లు ఏర్పాటు



ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం విద్యుత్ శాఖ (ఎపిసిపిడిసిఎల్) ఆధ్వర్యంలో గవర్నమెంట్ సర్వీసులకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు అమర్చుతున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏం భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మొట్ట మొదటిగా నగరంలో రాబర్ట్‌సన్ పోలీస్ స్టేషన్‌కు అమర్చామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి సునీల్ కుమార్, స్టేషన్ ఇంచార్జ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-అవనిగడ్డ : రీజినల్ సైన్స్ సెంటర్ తిరుపతి సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మలిక్యులర్ బయాలజీ వారి సంయుక్త ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక కష్ణాజిల్లా వారి సహకారంతో ఎడ్యుకేట్ యంగ్ పీపుల్ ఇన్ జెన్యూహెల్త్ అన్న నినాదంతో మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రచారం నిర్వహించారు. శుక్రవారం అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎగ్జిబిషన్ సైన్స్ అధికారి ఎండి షేక్ అహ్మద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకొని తమ భావి జీవితం కొరకు జన్యుపరమైన ఆరోగ్య సమస్యలు గురించిన అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రామచంద్రరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రేఖ రాణి, జన విజ్ఞాన వేదిక మూడు మండలాల కన్వీనర్ డాక్టర్ రామిశెట్టి శంకర ఆనంద్, జన విజ్ఞాన వేదిక అవనిగడ్డ వాలంటీర్ పిడి అమ్ములు, భాను ప్రకాష్, పాఠశాల సైన్స్ టీచర్స్ పుష్పకుమారి కష్ణవేణి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా శనివారం కూడా మొబైల్ మ్యూజియం ప్రదర్శించారు.


మొబైల్ ఎగ్జిబిషన్‌పై అవగాహన కల్పిస్తున్న జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు

ఘనంగా హిందీ భాషా దినోత్సవం



సెయింట్ జాన్స్ పాఠశాలలో...


కొమ్మారెడ్డి పాఠశాలలో...

ప్రజాశక్తి-బంటుమిల్లి : జాతీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలను బంటిమిల్లి మండలంలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాబు జాన్ .ఝాన్స్ సాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రతిభ పరిక్షలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. విద్యార్థులు హిందీ కవుల వేషదారణలతో అలరించారు.ఉపాధ్యాయులు దేవి ప్రశాంతి, తిరుమలరావు, నిర్మలా దేవి, శ్రీనివాసరమ్మ పాల్గొన్నారు. **కొమ్మారెడ్డి స్కూల్‌లో :** అలాగే జాతీయ హిందీ భాషాదినోత్సవాన్ని కొమ్మారెడ్డి స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు వకత్వ పోటీలు, వ్యాస రచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు హిందీ కవుల, కవయిత్రిల వేషధారణలతో, హిందీ స్కిట్ లు, చక్కని హిందీ పాటలు, కవితలతో అందరిని అలరించారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ కరస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ , స్కూల్ హెచ్ఎం ఎన్. శ్రీనివాసరావు, హిందీ ఉపాధ్యాయులు యస్. చంద్రశేఖర్ , వి. ఏడుకొండలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేస్తున్న బండి రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ లోని వలందపాలెం పాఠశాలలో జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ శనివారం పుస్తకాలు పంపిణీ చేసి మొక్కలు నాటారు. డివిజన్ ఇంచార్జ్ ఊచ చంటి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండి రామకష్ణ మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న చేయూతను ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు అందుపుచ్చుకోవాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువు ఒక్కటే మార్గమని అన్నారు. కూటమి నాయకులు గడ్డంరాజు, మోకా రవి,కూనపురెడ్డి ప్రసాద్, పొన్నూరు శేఖర్, కందుల ఫణి, పాల్గొన్నారు.



చైర్మన్ సుంకర రామబ్రహ్మం

ఉషారామలో హ్యాకథన్ పోటీలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథన్ పోటీలకు తేలప్రోలు ఈషా రామా ఇంజనీరింగ్ కళాశాల నుండి 50 మంది విద్యార్థులను ఎంపిక చేసి పంపుతున్నామని కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. శుక్రవారం తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల లో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథన్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుంకర రామబ్రహ్మం మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సిఎస్ఇ) , మరియు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఎఇ) విభాగాలకు చెందిన 200 మంది విద్యార్థులకు పోటీ నిర్వహించారు, ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టు లకు సంబంధించిన నమూనాలు ప్రదర్శించారు. వీరి నుంచి 50 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన 50 మంది విద్యార్థులను స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథన్ పోటీలకు పంపుతున్నామని చైర్మన్ రామబ్రహ్మం వివరించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్, సిఎస్ఇ,ఎఇ విభాగాదిపతులు డాక్టర్ ఎస్ ఎం రాయ్ చౌదరి, డాక్టర్ కె పి ఎన్ సత్యశ్రీ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల, మాజీ ఎమ్మెల్యే రావి

డాక్టర్ సుదేష్‌బాబుకు పితృవియోగం

ప్రజాశక్తి - గుడివాడ : ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుధేష్ బాబు తండ్రి తలారి రామకృష్ణారావు(85) శుక్రవారం రాత్రి శ్వాస కోశ వ్యాధితో విజయవాడ లోని ఒక హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించారు. దివంగత తలారి రామకష్ణ భౌతిక కాయానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పలువురు ఎన్ డి ఏ నాయ కులు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమాజ శ్రేయస్సుకు రామకష్ణ చేసిన సేవలను ఎమ్మెల్యే రాము ఇతర నాయకులు స్మరించుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయ కులు కామేపల్లి తులసి బాబు, లింగంప్రసాద్, గుత్తా శివరామకష్ణ (చంటి) రమేష్ చౌదరి, ప్రముఖ వైద్యులు చాగంటి పాటి రాజ్ కుమార్, గ్రామీణ వైద్యుల ఫెడరేషన్ ఫెంపా జిల్లా నాయకులు సాగిరాజు ఉదయభాన్ రాజు, గుడివాడ ఏరియా అధ్యక్షులు ఎర్రంనాయుడు రామకృష్ణారావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి డాక్టర్ సుధేష్ బాబుకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రహదారులు ఛిద్రం

ప్రజాశక్తి-గన్నవరం : అకాల వర్షాలు, వరదలతో రోడ్లు ధ్వంసమైపోయాయి. గత ఐదేళ్లుగా పాడైపోయిన రోడ్లు ఈ నెల 1న కురిసిన వర్షాలకు, బుడమేరు వరదలతో మరింత ఛిద్రమయ్యాయి. పెద్ద పెద్ద గుంతలు పడి, రాళ్లు తేలి చోదకుల వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఒక్కోచోట అసలు రోడ్డెక్కడుందో వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. లోతట్టు ప్రాంతాల్లోని రోడ్లపై నీరు నిల్వ ఉండి వాహనదారులకు ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. రాత్రివేళ పరిస్థితి మరీ ఘోరంగా ఉంటోందని, ఎక్కడ పడిపోతామోనని జనాలు భయాందోళనలు చెందుతు న్నారు. రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఈ గ్రామాల వాసులు కోరుతున్నారు. ఇది గన్నవరం మండలంలోని పలు గ్రామాల్లో రహదారుల పరిస్థితి. ఏ రోడ్డు చూసినా ఏమున్నది.. అడుగుకో గొయ్యి.. ఆదమరిస్తే ఆసుపత్రికేనోయి.. ప్రజల నోటి వినిపిస్తున్న మాట.


బూతిమిల్లిపాడు వద్ద ధ్వంసమైన రోడ్డు


బుద్దవరం వద్ద గోతులు పడిన రోడ్డు


దాసుడు పాకల వద్ద రోడ్డు దుస్థితి


తరిగొప్పల దగ్గరలో అడుగుకో గొయ్యి


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మహేష్, తదితరులు

కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాంకో లో కుప్పకూలి హాస్పిటల్‌లో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ డిమాండ్ చేశారు. రాంకో ఫ్యాక్టరీలో కారు డ్రైవర్‌గా పనిచేస్తూ 19 రోజుల క్రితం మృతి చెందిన లంకె కిషోర్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. కిషోర్ కుటుంబాన్ని రాంకో ఫ్యాక్టరీ యాజమాన్యం కాంట్రాక్టర్ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కుటుంబ సభ్యులతో కలిసి రాంకో ఫ్యాక్టరీ వద్ద ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. వర్క్ మెన్ కాంపెన్సేషన్ ప్రకారం కిషోర్ కుటుంబానికి యాజమాన్యం కాంట్రాక్టర్ న్యాయం చేయాలని లేబర్ కమిషనర్ కూడా ఈ విషయంపై స్పందించాలని కోరారు. సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్, నాయకులు ఏ విఠల్ రావు తదితరులు పాల్గొన్నారు.

చవితి సందర్భంగా అన్నదానం



ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం గొల్లపాలెం గట్టు దగ్గర కృష్ణ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకల సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ జనసేన పార్టీ నాయకులు తిరుపతి అనూష సురేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదానం ప్రారంభించారు.

దుర్గగుడి ఆదాయాన్ని దోచిన టిడిపి నేతలు

పోతిన మహేష్ ఆరోపణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరంలోని దుర్గమ్మవారి ఆలయంలో టిడిపి పందికొక్కులు చేరి మూడు నెలల్లో రూ.4 కోట్ల సొమ్ము కొట్టేశారని, దీనికి ప్రధాన సూత్రధారి మాజీ ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న అని వైసిపి నాయకులు పోతిన మహేష్ ఆరోపించారు. పార్కింగ్ కాంట్రాక్టర్ అమ్మవారి ఆలయానికి డబ్బులు చెల్లించకుండా మూడు కోట్ల రూపాయలు దోచేసారని అన్నారు. కనకదుర్గ నగర్‌లోని 24 షాపులకు 40 శాతం అద్దె తగ్గించి ఎటువంటి టెండర్ పిలవకుండా మూడు సంవత్సరాల పాటు 24 షాపులు కొనసాగించుకునేందుకు మరొక కోటి రూపాయలు వెరసి రూ.4 కోట్లు బుద్దా వెంకన్న అండ్ కో కొట్టేశారని ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. దుర్గగుడిలో అవినీతి వ్యవహారంపై తాము ఉద్యమిస్తామని మహేష్ అన్నారు.

పోతిన ఆరోపణలు సరికాదు : టిడిపి

దుర్గగుడి పార్కింగ్ వ్యవహారంలోనూ, షాపుల లీజుల వ్యవహారంలో మాజీ ఎంఎల్‌సి బుద్ద వెంకన్న నాలుగు కోట్ల రూపాయల మేర లబ్ది పొందారని వైసిపి నాయకులు పోతిన మహేష్ ఆరోపణలు చేయడం సరికాదని టిడిపి కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) తీవ్రంగా ఖండించారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుద్ద వెంకన్నపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మహేష్‌ను హెచ్చరించారు.

హిందీ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : దక్షిణ భారత హిందీ ప్రచార సభ చెన్నై వారిచే నిర్వహించే ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలు తిరువూరులోని సర్వోదయ పాఠశాలలో శనివారం ప్రారంభమయ్యాయి. మొత్తం 73 మంది పరీక్షలకు హాజరయ్యారని పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్ వై.వి.రమణమూర్తి తెలిపారు. ఈ పరీక్షలు హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ పర్యవేక్షించారు.

సిఎం, మంత్రికి ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు పాలాభిషేకం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గత ప్రభుత్వం తమ స్వార్థ ప్రయోజనాల కోసం నిర్వీర్యం చేసిన ఎక్సైజ్ శాఖ పునరుద్ధరణ ఉత్తర్వులను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా విడుదలయ్యేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆశించిన లక్ష్యాల మేరకు ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు పునరంకితం అవుతారని రాష్ట్ర ఎక్సైజ్ విభాగం ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం అధ్యక్షులు బి. నరసింహులు అన్నారు. ఎక్సైజ్ శాఖ పునరుద్ధరణ అంశంలో పూర్తిస్థాయి ఉత్తర్వుల విడుదలను పురస్కరించుకొని గురునానక్ నగర్ కాలనీలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఆవరణలో శనివారం ఉద్యోగులు, అధికారుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. విశాఖ జిల్లా అధ్యక్షులు కామేశ్వరరావు మాట్లాడుతూ ఎటువంటి పన్నులు చెల్లించకుండా అక్రమ మార్గంలో రాష్ట్రంలో ప్రవేశించే మద్య నియంత్రణ, విపరీతంగా పెరిగిపోయిన గంజాయి అమ్మకాలను నిర్మూలించటమే


సిఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

లక్ష్యంగా తమ శాఖ సంపూర్ణ స్థాయిలో ప్రభుత్వానికి సహకరిస్తుందని వివరించారు. సమావేశంలో ఏపీఈఓఏ జోనల్ కార్యదర్శి వి.ఎస్.ఎస్.ఎన్. వర్మ, విజయవాడ విభాగం నాయకులు ఆర్.వి. రామశివ, జి.ఎస్.కె. ధనరాజ్, ఎస్. శ్రీనివాసరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ సంఘం అధ్యక్షులు వి. శ్రీరామ్ తదితరులతో పాటు వివిధ స్థాయిల అధికారులు ఎక్సైజ్ శాఖ పునరేకీకరణ పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.


తిరువూరులో నిర్వహిస్తున్న లోక్ అదాలత్

పలు కేసుల్లో కక్షిదారులు రాజీ

ప్రజాశక్తి - తిరువూరు : జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా తిరువూరు ప్రిన్సి పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ కోర్టులో శనివారం జరిగిన మెగా లోక్ అదాలత్ లో సివిల్ 15, క్రిమినల్ 106, మొత్తం 121 కేసుల్లో కక్షిదారులు రాజీ పడినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకదాని లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.మోతీలాల్, అడిషన ల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎ. సింధూర, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకదాని లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

126 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - మైలవరం : జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో నిర్వహించిన లోక్ అదాలత్ 126 కేసులు పరిష్కారమైనట్లు మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి ఎం.శైలజ తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి శైలజ మాట్లాడుతూ రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్ క్రిమినల్ మనోవర్తి బ్యాంక్ కేసులు పరిష్కారం చేసుకొని తమ విలువైన సమయం డబ్బు ఆదా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి వి.టి కిషోర్, సీనియర్ న్యాయవాదులు ఎస్కేజే సత్యనారాయణ, రామకృష్ణ, బి.వెంకటరావు, ఎం.శరత్ బాబు, మైలవరం సిఐ దాడి చంద్రశేఖర్, మైలవరం రెడ్డిగూడెం జి.కొండూరు ఎస్ఐలు కక్షిదారులు పాల్గొన్నారు.

టాటా మోటార్స్ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 'ఫెస్టివల్ ఆఫ్ కార్స్' వేడుకల్లో భాగంగా టాటా మోటార్స్, టియాగో ఈవీ, పంచ్ ఈవీ, నెక్సాన్ ఈవీలపై అత్యంత సరసమైన ధరలను ప్రకటించినట్లు టాటా మోటార్స్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవత్స తెలిపారు. నగరంలోని టాటా మోటార్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. నెక్సాన్.ఈవీ కోసం రూ. 3 లక్షల వరకు, పంచ్.ఈవీపై రూ. 1.20 లక్షల వరకు తగ్గించబడ్డాయి. అని తెలిపారు .గత నెలలో ప్రారంభించిన కర్వ్.ఈవీకి అనుగుణంగా ఐసీఈ ధరలను కూడా తీసుకురాగలిగామని, ఆకర్షణీయమైన ధరలతో పాటు, నమ్మకమైన కాని తక్కువ రన్నింగ్ ఖర్చులు, సైలెంట్, ఈజీ డ్రైవ్‌లు, అలాగే పైన ఉన్న రెండు విభాగాల ఫీచర్ల నుండి కస్టమర్లు ప్రయోజనం పొందుతారు. అన్నారు .వినియోగదారులు దేశవ్యాప్తంగా ఉన్న 5,500 టాటా పవర్ ఛార్జింగ్ పాయింట్‌లలో దేని నుండైనా ఆరు నెలల పాటు ఉచితంగా ఛార్జింగ్‌ని పొందవచ్చు. ఈ ప్రత్యేకమైన, పండుగ ఆఫర్ అక్టోబరు 31 వరకు పరిమిత కాలానికి మాత్రమే అందు బాటులో ఉంటుందని టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవత్స పేర్కొన్నారు.

'శ్రీ విద్యాంజలి'లో హిందీ భాషా దినోత్సవం

ప్రజాశక్తి, వన్‌టౌన్ : హిందీని అందరూ నేర్చుకోవాలని, దేశంలో అత్యధికులు మాట్లాడే హిందీ నేర్చుకుంటే అన్నివిధాలా మంచిదని శ్రీ విద్యాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వించిపేట లోని శ్రీవిద్యాంజలి హైస్కూల్లో హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెబిఎన్ కళాశాల హిందీ భాష అధ్యాపకులు ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భాష లలో హిందీ ప్రముఖమైన భాషగా అభివర్ణించారు. అనంతరం స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.జ్యోత్స్న, టీచర్స్,పేరెంట్స్ కలిసి హిందీ భాషా పండితులు జబీనా, రేష్మా,పండిట్ ఎన్ శ్రీనివాస్ లను ఘనంగా సత్కరించారు. బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

రైతు, కౌలురైతులను తక్షణమే ఆదుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఇటీవల వచ్చిన వర్షాలు, వరదలకు పాలేరు పరివాహక గ్రామాల్లో కోతకు గురైన భూములు, మోటర్లు కొట్టుకొని పోవటం, పత్తి, వరి, మిర్చి పంటలు దెబ్బతినడంతో రైతులు, కౌలు రైతులకు ఈ వరదలు తీవ్ర నష్టాన్ని మిగిల్చేయని కాబట్టి తక్షణమే రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శులు ఏ.వి.ఆంజనేయులు, చెనుమోలు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బలుసుపాడు, అన్నవరం, రెడ్యానాయక తండా, బూదవాడ గ్రామాల్లోని ఇటీవల కురిసిన వర్షాలు, వరదలకు కోతకు గురైన భూములు, మోటర్లు, ట్రాన్స్ ఫార్మర్, ఎత్తిపోతల పథకాలను శనివారం రైతులు, కౌలు రైతులతో కలిసి ఏపీ రైతు సంఘం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శులు ఏవి ఆంజనేయులు సిహెచ్ సైదులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలేరు పరివాహక ప్రాంతంలో భూమి ఎక్కువగా కోతకు గురై రైతులకు ఎంతో నష్టాన్ని మిగిల్చిందన్నారు. పంపింగ్ స్కీములు పూర్తిగా ధ్వంసం అయ్యాయని అన్నారు. తక్షణమే ఈ స్కీములకు మరమ్మతులు


పాడైన పంట భూములను పరిశీలిస్తున్న ఆంజనేయులు

చేయాలన్నారు. దెబ్బతిన్న పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేయించాలని, త్వరితగతిన మోటార్లకు కరెంట్ సరఫరా చేయాలని, దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోటా కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి గోపి నాయక్, రైతులు జి నాను, జి శ్రీను, భూక్య బిక్యా, రేగండ్ల శ్రీనివాసరావు, మీగడ పుల్లారావు, పోతుపాక పేరయ్య, వీరభద్రం పాల్గొన్నారు.


కార్మికుడిని ఆస్పత్రిలో పరామర్శిస్తున్న ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

శ్రీను కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మున్సిపల్ వర్కర్ చెదల శ్రీనును సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, జిజిహెచ్ సిఐటియు యూనియన్ కార్యదర్శి తిరుపతమ్మ పరామర్శించారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇబ్రహీంపట్నం పారిశుద్య కార్మికుడు చెదల శ్రీను పాము కాటు (విష పురుగు) కాటు వల్ల చేతి వేళ్ళు తీవ్రంగా గాయ పడటంతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మున్సిపల్ అధికారులు మూడు వేలు సాయం చేశారని, అతనికి హాస్పటల్లోనూ రోజువారీ ఖర్చులకి అధికారులు సాయం చేయాలని కోరారు.

'శ్రీవాహిని'లో ఇంజనీర్స్‌డే

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుం డం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా ఇంజనీర్స్ డే వేడుకలు శనివారం కళాశాల యాజమాన్యం, అధ్యాప కులు ఘనంగా నిర్వహించారు. ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రోజాకుమారి ముఖ్యఅతిథి గా పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోవద్దని చెప్పారు. విద్యార్థి దశ నుండే కష్టపడే తత్వం అలవర్చుకోవాలని సూచించారు. సివిల్ ఆర్కిటెక్ట్ మేడా శ్రీనివాసరావు, కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కళాశాల కరస్పాండెంట్ పోటు నాగే శ్వరరావు, కళాశాల ట్రెజరర్ ఎం.కిషోర్ బాబు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు, కళాశాల విభాగాధిపతులు పాల్గొన్నారు.

పేట డిపో గ్యారేజ్, పరిసర ప్రాంతాలు తనిఖీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : స్థానిక శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) శనివారం డిపో గ్యారేజ్, సిబ్బంది విశ్రాంతి గదులు, పరిసర ప్రాంతాలు, డిపో మేనేజర్ వారి కార్యాలయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతి నిధులు, గౌరవ శాసన సభ్యులు, డిపో మేనేజర్, ఇతర డిపో అధికారులు, వివిధ యూనియన్ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బందికి అవసరమైన మంచి నీరు, ఫ్యాన్లు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, మంచి నీరు తదితర నిత్యావసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, కార్యాలయ గదుల్లో రంగులు వేయించాలని ఆదేశించారు.

పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి విస్సన్నపేట : ఓ వ్యక్తి బాలికపై అత్యాచారం చేసినట్లు పోక్సో కేసు నమోదైంది. స్థానికుల కథనం ప్రకారం...చంద్రుపట్లకు చెందిన శివయ్య అదే గ్రామానికి చెందిన బాలికపై ఇంట్లో ఎవరూ లేనిసమయంలో అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు సెక్షన్ (4) పోక్సోయాక్ట్ 64(1) బిఎన్ఎస్ కేసు కింద ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ తిరువూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.గిరిబాబు, విస్సన్నపేట, ఎస్ఐ జి.రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వరద బాధితులకు సాయం



అవనిగడ్డ మండలంలో సాయం చేస్తున్న మండలి వెంకట్రామ్, తదితరులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : వరదల వల్ల దెబ్బతిన్న పులిగడ్డ పంచాయతీలోని పల్లెపాలెం రేగులంక వాసులతోపాటు వసుమట్ల గ్రామానికి చెందిన వరద బాధితులకు వసుమట్ల గ్రామానికి చెందిన గోసాల బాపనయ్య పెద్ద కుమారుడు గోసాల రాజు సాయం అందించారు. గోసాలరాజు ఝార్ఖండ్‌లోని రాంచీలో నివాసం ఉంటున్నాడు. వరదకు నష్టపోయిన విషయాన్ని తెలుసుకున్న రాజు పుట్టి పెరిగిన గ్రామానికి తన వంతు సహాయం అందించాలని నిత్యవసర సరుకులను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయులు మండలి వెంకట్రాం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచేశ్వరరావ, మండలి దినేష్, మండల శేషు మండలి సుదీర్ పాల్గొన్నారు.

అలాగే వరదల వల్ల అవనిగడ్డ మండలం నదీ గర్భంలోని గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోగా వారికి పలు సేవా సంస్థలు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నారు. శుక్రవారం దక్షిణ చిరువోలు లంక వరద బాధితులకు అవనగడ్డ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్, టిడిపి జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి పరచూరి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు.మేడి లంక ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్సీ కాలనీ ఓడుగువారిపాలెం ప్రాంతాల్లో 300 మంది బాధితులకు దుప్పట్లు సహాయం అందించారు. అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన పోతరాజు ఫౌండేషన్ మండల పరిధిలోని పాత ఎడ్లలంక పులిగడ్డ పల్లెపాలెం ప్రాంతాలకు చెందిన 160 కుటుంబాలకు రూ75 వేలతో నిత్యావసరాలు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా బాధితులకు పంపిణీ చేశారు.పోతరాజు ఫౌండేషన్ వ్యవస్థాపకులు పోతరాజు భాస్కరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, ఉపాధ్యక్షులు తుంగల నరేష్ పాల్గొన్నారు.

రూ.5లక్షలు విరాళం అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : వరద బాధితులను ఆదుకోవడంలో విజయ హైస్కూల్ అగ్రగామిగా నిలిచిందని అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం చల్లపల్లిలోని విజయ అకాడమీలో అవనిగడ్డ నియోజకవర్గంలోని లంక, ద్వీప గ్రామాల వరద బాధితులను ఆదుకోవడం కోసం విజయ హైస్కూల్ విద్యార్థులు సమీకరించిన రూ.ఐదు లక్షలు విరాళాన్ని ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్టి చేతుల గట్టి సహాయం స్ఫూర్తిదాయ కమన్నారు. బాధలో ఉన్న వారిని ఆదుకోవాలనే మానవత్వం చిన్న వయసులోనే విద్యార్థులలో కలిగిం చేందుకు ఈ విరాళాల సేకరణ కార్యక్రమం చక్కని వేది కగా నిలిచిందన్నారు. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గొర్రె పాటి వెంకట రామకష్ణ, ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు, ఎంపీపీ కోట విజయ రాధిక, ఎంఈఓ పీ.వెంక టేశ్వరరావు, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** దేవుని సేవ చేస్తు విపత్కర సమయంలో స్పందించి ప్రజలకు సేవ చేసేందుకు వేశపోగు విజయబాబు ముందుకు రావడం అభినందనీయమని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక గుడ్‌మెన్ పేటలోని లావ్ అండ్ కంపాషన్, వేశపోగు జాకబ్ మెమో రియల్ చర్చి ఆధ్వర్యంలో నందివాడ మండలంలోని రామాపురంలో బుడమేరు వల్ల మునిగిపోయిన గ్రామాల ప్రజలకు నిత్యావసర, దుస్తులు, ఆహార ప్యాకెట్ల వాహనానికి యలవర్తి జెండాను ఊపి ప్రారంభించారు. వేశపోగు హన్నా, పాసర్లు జాక్‌టిమ్, జాక్‌బ్రెంట్ రాయ్, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, కంచర్ల సుధాకర్, వేశపోగు ఇమ్మానియేల్ పాల్గొన్నారు.


గుడివాడలో...


అవనిగడ్డలో...



గుడివాడలో...

బాధితులకు మెరుగైన పరిహారాన్ని అందిస్తాం : వెనిగండ్ల

నందివాడ మండల పరిధిలోని వరద ముంపు గ్రామాల్లో బాధిత కుటుంబాలకు మెరుగైన పరిహారం అందించేలా అన్ని విధాలుగా కషి చేస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మండలంలోని చిన లింగాల గ్రామంలో శనివారం వరద ప్రభావంతో ఏర్పడిన గడ్డి కొరత కారణంగా మండలంలోని పాడి రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న 5.5 మెట్రిక్ టన్నుల పశు గ్రాస పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద లింగాల, చిన్న లింగాల, చేదుర్తిపాడు, ఒద్దుల మెరక, అరిపిరాల, ఇలపర్రు గ్రామాల పరిధిలోని పాడి రైతులకు 220 పశు గ్రాస బస్తాలను ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు. వరద ప్రభావంతో ప్రజలు సర్వం కోల్పోయారని, పశువులకు గ్రాసం కొరత రాకుండా ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా పశుగ్రాసాన్ని పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వ రరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండ ల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** వరద బాధితులకు శ్రీ సాయి విద్యానికేతన్ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు సంతరోడ్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ విద్యార్థులు స్పందించి వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సాయంగా రూ.3500 విరాళాలను అందించారు. ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ విద్యార్థులను అభినం దించారు.


పోటీలను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావ్

నవోదయలో యూత్ పార్లమెంట్ పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజాస్వామ్య మూలాలను పటిష్టం చేయడంతో పాటు పార్లమెంటు పనితీరుపై విద్యార్థి లోకం మరింత అవగాహన కలిగి ఉండేందుకు యూత్ పార్లమెంట్ కార్యక్రమం వీలు కల్పిస్తుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అభిప్రాయపడ్డారు. శనివారం బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో ని జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాలలో 26వ యూత్ పార్లమెంట్ పోటీలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి గన్నవరం నియోజ కవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ముందుగా పాఠశాల స్థల దాత దోనవల్లి గురునాథం, బాలమ్మ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం పాఠశాల ప్రాంగణం లో శాస్త్రవేత్తల విగ్రహాలతో ఏర్పాటు చేసిన గ్యాలరీని ప్రారంభించారు. వన మహోత్సవం లో భాగంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పార్లమెంట్ సమావేశాలు జరిగే తీరు, పలు అంశాలపై చర్చలు జరిగే విధానాన్ని ఈసందర్భంగా విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు చూపించారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు ప్రధానమంత్రి చక్కగా సమాధానాలు ఇచ్చారు. మధ్య మధ్యలో చర్చలు పక్కదారి పడుతుండగా స్పీకర్ సభను అదుపులోకి తీసుకువచ్చిన తీరు అసలైన పార్లమెంట్ చర్చను తలపించింది. దేశవ్యాప్తంగా 88 నవోదయ పాఠశాలలు పాల్గొంటున్న ఈపోటీల్లో విజేతలకు న్యూఢిల్లీలో బహుమతులు అందచేస్తారు. ఈ కార్యమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, కార్యక్రమ పర్యవేక్షకులు ఉపాధ్యా యులు నటరాజు, టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రాపై ఆఫర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా స్మార్ట్‌ఫోన్‌పై ఎన్నడూ చూడని ధరను అందిస్తున్నామని, అలాగే పండుగల సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు కూడా ఇస్తున్నామని శాంసంగ్ రీజనల్ ఇంఛార్జి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. నగరంలోని శాంసంగ్ షోరూం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు ఈ నెల 12 నుండి, గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా పరిమిత వ్యవధి ఆఫర్‌లో భాగంగా కేవలం రూ. 1,09,999కి అందుబాటులో ఉంటుంది. అన్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ అసలు ధర రూ. 1,29,999 కాగా, ప్రత్యేక ధరలో రూ. 8,000 ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్‌తో పాటు రూ. 12,000 అదనపు అప్‌గ్రేడ్ బోనస్ కూడా ఉంటుంది అని తెలిపారు. ప్రత్యామ్నాయంగా, వినియోగదారులు రూ. 12,000 బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌ను కూడా పొందవచ్చు. అదనంగా, వినియోగదారులు 24 నెలల పాటు నో కాస్ట్ ఈఎంఐ ప్రయోజనం సైతం పొందవచ్చు.అని తెలిపారు

ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరుస్తాం

ప్రజాశక్తి.-గన్నవరం : అధికారంలోకి వచ్చి రెండు నెలల లోపే తమను మాత సంస్థలోనికి మార్చినందుకు కతజ్ఞతగా గన్నవరం ప్రొహిబిషన్అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది కలసి స్టేషన్ ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో నుంచి తమ మాతృ సంస్థ అయిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు బదిలీ చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఇన్స్పెక్టర్ బి.వరాల రాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్పెషల్ ఎన్‌ఫోర్స్మెంట్ బ్యూరోను రద్దుచేసి, మళ్ళీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌లో విలీనం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు శనివారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లోని సిబ్బంది పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ రామ్మోహనరావు, ఎస్.ఐలు మధుబాబు, కరుణప్రియా, సిబ్బంది పాల్గొన్నారు.


గన్నవరం ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్

అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : మండలంలోని గ్రామాల్లో వాడవాడల గణేష్ వారోత్సవాలు ఘనంగా నిర్వపి ాస్తున్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ, వెలివోలు, స్థానిక పెదకళ్ళేపల్లి రోడ్డు లోని విఘ్నేశ్వర దేవాలయం వద్ద గణపతి ఉత్సవాలు పురస్కరించుకొని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు మండలి సభ్యులు మండలి బుద్ధప్రసాద్ తనయుడు యువ నాయకుడు మండలి వెంకట్రాం పాల్గొని ఉత్సవ మూర్తిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయ రాధిక, ఎంపీటీసీలు రాజులపాటి అంకమ్మ, పైడిపాముల స్వప్న, మాజీ ఎంపీటీసీ దేవభక్తుని గోపాలకష్ణ, టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, టీడీపీ తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, టీడీపీ నాయకులు రాజులపాటి జగదీష్ పాల్గొన్నారు.

నులి పురుగుల మందు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : మండల పరిషత్ కార్యాలయంలో నులి పురుగుల మందు పంపిణీ చేశారు. మండల ఎంపిపి ఆకుల హనుమంతురావు చేతుల మీదగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా నులిపురుగుల మందును అందజేశారు. హెల్త్ డిపార్ట్మెంట్, ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రద్యుమ్న

విజయవాడ : శ్రీ కనకదుర్గ అమ్మవారిని రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యదరి పిఎస్ ప్రద్యుమ్న శనివారం దర్శించు కున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి ప్రసాదం అందజేశారు. ఆలయ ఈవో కె ఎస్ రామరావు అమ్మవారి ప్రసాదాలు,, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.

గేదెలు మృతిచెందినా పట్టించుకోలేదు

ప్రజాశక్తి - నందిగామ : ఇటీవల కురిసిన వర్షాలకు పశుగ్రాసం దొరకక మూడు గేదెలు చనిపోయిన ప్రభుత్వం నుండి నష్టపరిహారం రాలేదని నందిగామ మండలం అనాసాగరం గ్రామానికి చెందిన సిరివెళ్ళ వెంకమ్మ, కృష్ణ దంపతులు వాపోయారు. శనివారం వారు విలేకరుల తో మాట్లాడుతూ వరదలకు మూడు గేదెలు చనిపోయిన నందిగామ పశువుల వైద్యులు పట్టించుకోవడం లేదని, చనిపోయిన గేదెలు పోటో లు తీయకుండా బతి కున్న గేదెలు పోటో లు తీసుకుని వెళ్ళారని తెలిపారు. ఒక్కొక్క గేదె లక్ష రూపాయల వరకు వుంటుందని, ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందించాలని కోరారు.


పెదపారుపూడి మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరి పంట

బుడమేరు వరదలో ముంచి...

కనీవినీ ఎరుగని రీతిలో వచ్చిన బుడమేరు వరద నీరు బయటకు పోయింది. కానీ ఇంకా కొన్ని ఇళ్లల్లో మురుగు, బురద పెద్ద ఎత్తున మేటవేసి ఉంది. రాజీవ్‌నగర్, ఎల్‌బిఎస్ నగర్, ఉడా కాలనీ, రాధానగర్ తదతర ఏరియాల్లో నేటికీ ఇళ్ల మధ్య సన్న సందుల్లో...గొందుల్లో మురుగునీరు ఇంకా బయటకు పోలేదు. వైఎస్‌ఆర్ జక్కంపూడి కాలనీలో బురద అలాగే ఉంది. చుట్టుపక్కల నడుమల లోతు నీరు తాండవిస్తూనే ఉంది. పిల్లల పుస్తకాలు, విలువైన రికార్డులు, కాగితాలు, వస్తువులు తడిచిపోయి నీటి పాలయ్యాయి. ఇళ్లల్లోని మంచాలు, కుర్చీలు, ఫ్రిజ్, సోఫాలు, బీరువాలు, ఇతర వస్తువులు, గృహెూపకరణాలు మొత్తం నీటి పాలయ్యాయి. ఒక్కొక్క కుటుంబానికి కనీసంగా రూ. లక్ష నుంచి రెండు, మూడు లక్షల వరకు కూడా నష్టపోయింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాలలు పున:ప్రారంభిస్తున్నా...తరగతులు జరిగే వాతావరణం లేదని టీచర్లు, విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు. అపరిశుభ్రత వాతావరణం, పేరుకుపోయిన చెత్తా, చెదారం, మురుగు, బురదతోపాటు విపరీతంగా పెరిగిపోతున్న దోమలు, ఈగల వలన విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. కనీసమైన భోజన వసతి లేక పేద ప్రజలు అలమటిస్తున్నారు. ఇళ్లల్లో పేరుకుపోయిన బురద, మురుగు, ఇతర వ్యర్థాలను తొలగించి, శుభ్రం చేసుకోవడానికి బాధిత ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. జరిగిన నష్టం జరిగింది. కనీసంగా ఇళ్లు శుభ్రం చేసుకోవడానికి నీరు దొరకని పరిస్థితి తయారయింది. అన్నపానీయాల కోసం ప్రజలు అలమటిస్తున్నారు. అనేక మంది మృత్యువాత పడటంతో వారి కుటుంబాలు, బంధువులు తీవ్ర విషాదంలో ఉన్నారు. బుడమేరు వరద ప్రజలను నిండా ముంచింది. కోలుకోలేని దెబ్బతీసింది. ప్రాణ నష్టంతో పాటు వివిధ రూపాల్లో భారీ ఆస్తి నష్టం జరిగింది. వరదల్లో చిక్కుకొని 30 మందికి పైగా జనం చనిపోయినట్లు అనధికారికంగా వార్తలు అందుతున్నారు...26 మంది మృతి చెందినట్లు ప్రభుత్వ లెక్కలు చెపుతున్నాయి. పశువులు, మేకలు, గొర్రెలు, కుక్కలు, పిల్లులు, కోళ్ల భారీ సంఖ్యలో మృతి చెందాయి. జనజీవనం అస్తవ్యస్తం అయింది. ప్రాణాలు కాపాడుకోవడానికి కట్టుబట్టలతో జనం బయటపడాల్సి

వీక్షణం

వచ్చింది. గూడు, కూడు చెదిరిపోయాయి. వీధులు పాలయిన అనేక మంది ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. పొయ్యి మీదకు లేవు...పొయ్యి కిందకు లేవు. అని బాధితులు వాపోతున్నారు. కనీవినీ ఎరుగని రీతిలో 40 వేల క్యూసెక్కుల మేర బుడమేరకు వరద వచ్చింది. దీని సామర్థ్యం 11 వేల క్యూసెక్కులు మాత్రమే. ఈ రెండు, మూడు దశాబ్దాల కాలంలో ఇంత భారీ స్థాయి వరద వచ్చిన పరిస్థితి లేదని ఇరిగేషన్ రికార్డులు విధితం చేస్తున్నాయి. ఒక్క సింగ్‌నగర్ ప్రాంతంలోనే ఎనిమిది డివిజన్లు, 30 వేల కుటుంబాలు, లక్ష మందికి పైగా వరద ప్రభావానికి గురై అనేక రూపాల్లో ఇబ్బందులు పడ్డారు. సింగ్‌నగర్ ప్రాంత ప్రజలతో పాటు భవానీపురం, ఊర్మిళానగర్, హెచ్‌బి కాలనీ, అలాగే ఉగ్రరూపం దాల్చిన కృష్ణానది వరద కారణంగా రిటైనింగ్ వాల్ పక్కగా రామలింగేశ్వర్‌నగర్ ఏరియాలో నుంచి తారకరామానగర్, భూపేష్‌గుప్తానగర్ తదితర ప్రాంతాల్లోని గృహాలు దెబ్బతిన్నాయి. అనేక రూపాల్లో ప్రజలు నష్టపోయారు. వరద ప్రభావిత ప్రాంతంలో 53 వేల ఇళ్లుకు నష్టం వాటిల్లినట్లు, 36,923 ద్విచక్రవాహనాలు, రెండు వేల కార్లు దెబ్బతిన్నట్లు, అలాగే 26,545 టివిలు, 31 వేలకు పైగా ఫ్రిజ్‌లు, 20 వేలకు పైగా వాషింగ్ మెషీన్లకు నష్టం వాటిల్లినట్లు స్వయంగా రాష్ట్ర మునిసిపల్‌శాఖామంత్రి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వ లెక్కలకు, బాధితులు క్షేత్ర స్థాయిలో వివిధ రూపాల్లో జరిగిన నష్టాలను పరిశీలిస్తే పొంతనే లేకుండా పోతోంది. 61,63, 64 డివిజన్లలోని 10 వీధులు, 1500 ఇళ్లు నేటికీ నీట మునిగి ఉన్నాయని అధికారులు వివరిస్తున్నారు.

గత నెల 30, 31 తేదీల్లో కురిసిన భారీ వర్షానికి 26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడం, వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద అంచనా. అలాగే దిగువకు విడుదల చేస్తే జరగబోయే పరిణామాలను ముందస్తుగా మంత్రులు, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు చర్చించడం, వెంటనే ప్రభుత్వానికి ఉన్న అనేక వనరుల రూపంలో వరద ప్రభావిత ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయడం, వారిని వేరే ప్రాంతాలకు తరలించడం ప్రభుత్వం,జిల్లా స్థాయి అధికారులు ఘోరం వైపల్యం చెందారని నేటికీ ప్రజల్లో నానుతున్న చర్చ. సిపిఎం మాత్రం సింగ్‌నగర్, జక్కంపూడి తదితర ప్రాంతాల్లో పలు ఆహారం పంపిణీ కేంద్రాల ద్వారా గత ఎనిమిది రోజుల నుంచి లక్షలాది మందికి భోజనం వడ్డిస్తూ వరద బాధిత ప్రజలను ఆదుకునే పనిలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

- రాజు

ఏచూరికి నివాళి

ప్రజాశక్తి - భవానీపురం : సిపిఎం ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యులు సీతారాం ఏచూరీ పార్థివదేహానికి విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) శనివారం ఢిల్లీలోని ఆయన నివాసానికి వెళ్లారు. పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఏచూరితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

వీరులపాడు : దొడ్డ దేవరపాడులో సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి హరిబండ్ల ఆనందరావు మండల కమిటీ సభ్యులు పల్లె కంటి బాబురావు గ్రామ సిపిఎం సభ్యులు సరిమెళ్ళ స్వామి, అరిగెల గోపయ్య, కొత్తపల్లి ఏసు, సురేషు, పల్లెకంటి ప్రసాదరావు, సరిమళ్ళ ముత్తు లింగం, హరిబండ్ల రాజారావు తదితరులు పాల్గొన్నారు

నందిగామ : నందిగామ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరికి శనివారం ఉదయం నందిగామ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో నివాళులర్పించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిరుమామిళ్ళ చైతన్య కుమార్ (చిన్ని) పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కే.గోపాల్, వాకర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిరుమామిళ్ల చైతన్య కుమార్ (చిన్ని), మన్నెం దాసు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మన్నెం శ్రీరామ్మూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : కొండపల్లి సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏచూరికి నివాళి అర్పించారు. కొండపల్లి సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి కొండపల్లి సిపిఎం, కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం ఇబ్రహీం పట్నం మండల కార్యదర్శి యం మహేష్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ , మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర రావు ఉన్నారు.

బాధితులకు సాయం, చెక్కులు అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వరద బాధితులకు సన్ రైజ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యములో 125 కుటుంబాలవారికి ఒక్కొక్క కుటుంబానికి దుప్పటి, లుంగీ, టవల్, చీర ఒక్కొక్కటి చొప్పున దుస్తుల కిట్‌లను అందచేశారు. శనివారం పాత రాజరాజేశ్వరిపేట సాయిబాబాగుడి వద్ద వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 202 గవర్నర్ చిన్నం రామకృష్ణ, క్లబ్ అధ్యక్షులు మజ్జి ఈశ్వరరావు, గౌరవ అధ్యక్షులు మరుపిళ్ల హనుమంతరావు, కార్యదర్శి దరిశి గురుప్రసాద్, సహాయకార్యదర్శి గూడేల ఆనంద్, కార్యవర్గ సభ్యులు పొట్నూరి చిన్నా, ఈది దాలినాయుడు , పిళ్ళా అశోక్ వీర్, వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ లింగిపిల్లి రామకష్ణ తదితరుల చేతులు మీదుగా ఈ కిట్‌లను వరద బాధితులకు అందచేశారు.

విజయవాడ : ఇటీవల ఉమ్మడి కృష్ణాజిల్లా, ప్రత్యేకించి విజయవాడలోని 32 డివిజన్లలో వరదల వల్ల నష్టపోయిన వర్తకులు, వ్యాపారులు, కిరాణా దుకాణాలు, చిరు వ్యాపారుల నుంచి విజయవాడ చాంబర్ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు గడ్డం బాల వెంకట రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపారులకు జరిగిన నష్టంపై ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చి సాయం పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానించామన్నారు. తన నేతృత్వంలో చాంబర్ ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ శ్రీకాంత్, చాంబర్ మేనేజర్ వంకాయలపాటి కామేశ్వరరావు దరఖాస్తులు స్వీకరించగా సుమారు 300 మందికి పైగా వ్యాపారులు తమకు జరిగిన నష్టం వివరాలను ఫొటోలతో సహా దరఖాస్తు రూపంలో చాంబర్ కార్యాలయంలో అందజేశారన్నారు. దరఖాస్తులు అందజేసిన వారిలో విజయవాడలోని 32 డివిజన్లలో అన్ని రకాల వ్యాపారులు, వర్తకులున్నారని సిఎం చంద్రబాబు, ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వ్యాపారులను ఆదుకోవాల్సిందిగా కోరతామన్నారు.

ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన ఆర్ల పున్నయ్య (65) ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల సమయంలో గేదలు మేపటానికి వెళ్లి పెద్దవాగులో కొట్టుకుపోయి మతి చెందిన విషయం పాఠకులకు విధితమే. మతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం కింద ప్రభుత్వం నుండి మంజూరైన 5 లక్షల చెక్కును శనివారం తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సూచనల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కష్ణారెడ్డి భార్య ఆర్ల శివపార్వతికి అందజేశారు.

భవానీపురం : పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి ఆదేశాలతో 42వ డివిజన్ పరిధిలో శుక్రవారం అనారోగ్యంతో మరణించిన టిడిపి కార్యకర్త యలకల శ్రీనివాసరావు కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఎన్‌డిఎ కూటమి నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

మొయినుద్దీన్‌కు సన్మానం

ప్రజాశక్తి - మైలవరం : పేద వృద్ధుల సహాయార్థం ఆర్థిక సాయం చేసిన ఎన్నారై షేక్ ఖాజా మొయినుద్దీన్‌ను శనివారం స్థానిక మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ మాట్లాడుతూ మదర్ థెరిసా ట్రస్ట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవకు గుర్తింపుగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుండి నీతి అయోగ్ వంటి వాటిల్లో అర్హత పొంది టాక్స్ మినహాయింపు లభించిందన్నారు. స్వచ్ఛంద సంస్థ లకు అతి ముఖ్యమైన ఎఫ్‌సిఆర్‌ఎ గుర్తింపు లభించిందని తెలిపారు.

ఏచూరికి పలువురు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి సంతాప సభ కార్యక్రమాలు విజయవాడలోని పలు ప్రాంతాల్లో జరిగాయి. ముందుగా ఏచూరి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎంకు, దేశానికి, ముఖ్యంగా వామపక్ష ఉద్యమానికి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏచూరి నిర్వర్తించిన పాత్రను నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 1,30వ డివిజన్లలో స్థానిక పార్టీ కమిటీల ఆధ్వర్యంలో ఏచూరి సంతాప సభ కార్యక్రమాలను నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్, ఇతర స్థానిక నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట కళ్యాణ్ మాట్లాడుతూ సీతారామ్‌ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ షకీల, యం అజయ్, వెంకటేశ్వరరావు, ఝాన్సీ, కృష్ణ, లక్ష్మణరావు పాల్గొన్నారు.

పశువులకు గ్రాసం కొరత

ప్రజాశక్తి- నందిగామ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనంతరం వచ్చిన వరదలకు నందిగామ పట్టణం పరిధిలోని పశుపోషకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వ పశు వైద్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణ పరిధిలోని 20 వార్డులకు చెందిన పశు పోషకాలు తమ పరిస్థితిని నందిగామ పశు వైద్యాధికారులకు వినతిపత్రం రూపంలో అందజేసినా పట్టించుకున్న పాపాన పోలేదని పశు పోషకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అమ్రిత సాయి కళాశాలకు ఎన్‌బిఎ గుర్తింపు

ప్రజాశక్తి - కంచికచర్ల : అమ్రిత సాయి కళాశాలలో ఆమోదం ఉన్న అన్ని విభాగాలకు ఎన్ బీఏ – టైర్ 1 గుర్తింపు లభించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె. రామ మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామ్మోహనరావు మాట్లాడుతూ కళాశాల అవలంబించే అకడమిక్ ప్రోగ్రాం కర్రికులం అంతర్జాతీయ స్థాయిలో ఉండటం వల్ల ఎన్ బీఏ టైర్ 1 (వాషింగ్టన్ అకార్డ్) గుర్తింపు లభించినట్లు తెలిపారు. కళాశాల పాటించే ఉన్నత ప్రమాణాలను, అడ్వాన్స్ లాబ్స్ ద్వారా విద్యార్థులకు ఇచ్చే శిక్షణ, ప్రాంగణ ఉద్యోగ అవకాశాలు, డిజిటల్ ఆన్లైన్ ప్రోగ్రామ్స్ మొదలగు అంశాలను పరిశీలించిన టీం, అమ్రిత సాయికి ఎన్ బీఏ టైర్ 1 గుర్తింపును సిఫారసు చేసినట్లు తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ కె.సాయి మనోజ్ మాట్లాడుతూ తమ కళాశాల ఇండస్ట్రీ అవసరాలకు తగినట్లుగా కళాశాలలో ఉన్న ఐఒటి, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు అండ్ మెషిన్ లెర్నింగ్, సైబర్ ఫోరెన్సిక్స్, బిగ్ డేటా, క్రిప్టో లాబ్స్ వంటి అడ్వాన్స్ లాబ్స్ ద్వారా ఉత్తమ శిక్షణ ఇస్తున్నామన్నారు. కళాశాలలో అందుబాటులో ఉన్న సి ఎస్ ఈ, ఈసీఈ, ఈఈఈ విభాగాలకు ఎన్ బీఏ – టైర్ 1 గుర్తింపు లభించినట్లు తెలిపారు. అటానమస్ కళాశాలలకు వర్తించే ఎన్ బీఏ టైర్ 1 గుర్తింపు పొందిన కళాశాలల్లో పశ్చిమ కృష్ణాలోనే అమ్రిత సాయి మొదటి కళాశాల అని తెలిపారు.



రవాణా శాఖ మంత్రిని కలిసిన గులాం గౌస్

ప్రజాశక్తి - నందిగామ : ఆంధ్రరాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని నందిగామ చెందిన హెవీ గౌస్ మోటార్ డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ పఠాన్ గులాం గౌస్ శనివారం కలిశారు. విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని గౌస్ మోటార్ హెవీ డ్రైవింగ్ స్కూల్ అధినేత పఠాన్ గులాం గౌస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌస్ మంత్రి దగ్గరికి అనేక సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యం పడే ఇబ్బందులు పరిష్కరిస్తారని గౌస్‌కి హామీ ఇచ్చారు

ప్రథమ చికిత్సతో ప్రాణాలు రక్షించుకోవచ్చు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: అత్యవసర సమయాల్లో వెంటనే ప్రథమ చికిత్స అందించడం ద్వారా ప్రాణపాయ స్థితి నుండి కాపాడ వచ్చని ప్రముఖ వైద్య నిపుణులు మరియు సెయింట్ జాన్స్ అంబులెన్స్ అసోషీయన్ కార్యదర్శి కోలా విజయ శేఖర్ అన్నారు. స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.